క్లుప్తంగా

బీఆర్ఎస్ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): ఈ నెల 25న మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ ప్రతినిధుల సభకు భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు హాజరుకావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం చిన్నశంకరంపేటలో మాట్లాడారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, జెడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదవరావు తదితరులు ఉన్నారు.

కూచారంలో స్వచ్ఛభారత్



వీధులను శుభ్రం చేస్తున్న యువత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని 7వ వార్డులో 262వ వారంలో భాగంగా స్వచ్ఛభారత్ చేపట్టి పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి వీధులను శుభ్రం చేశారు. చెత్త, చెదారాన్ని సేకరించి, డంప్‌యార్డ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో యువతతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలకు ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం



కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయం పంచమ వార్షికోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 24, 25వ తేదీల్లో రెండురోజుల పాటు ఆలయ పంచమ వార్షికోత్సవాలను గ్రామ గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. 24న గంగకు పోవడం, మైలలు తీయుట, అన్నదానం, 25న అమ్మవారికి అభిషేకం, బోనాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఉత్సవాలను అన్ని ఏర్పాటు చేశామని గౌడసంఘం సభ్యులు తెలిపారు.

నిధుల మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): పాడైపోయిన గ్రామీణ రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని పోతుల బోగూడ నుంచి పాంబండ, ఉసిరికపల్లి, చండి, గోమారం, నవాబుపేట మీదుగా అనంతరం చౌరస్తా వరకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం 38 కోట్లు మంజూరు చేసిందన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, నర్సారెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

సన్మానం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు మురళిమాదిగ జిల్లా కలెక్టరేట్‌లో దళిత సేవారత్న అవార్డు అందుకున్నారు. దీంతో మండలంలోని దళిత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచయ్య, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు వేణుమాధవ్, సత్యనారాయణ, సిద్దిరాములు, నర్సింలు, ఆకుల సంపత్, మాజీ సర్పంచ్ కిష్టయ్య ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని అంతారంగేట్ బస్టాండ్‌లో సలాబత్‌పూర్ గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డిగారి మీన జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ప్రవీణ్‌రెడ్డి, సర్పచ్ రజితసాయిరెడ్డి, గ్రామ నాయకులు పెద్దసాయిరెడ్డి, మనోహర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, వీరారెడ్డి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి రైతువేదికలో సోమవారం రెండోవిడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సును ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి రాజు, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, అధికారులు హాజరు కానున్నట్లు చెప్పారు.

ఆలయాల్లో భక్తుల సందడి



శివ్వంపేట(నర్సాపూర్): ఆలయంలో కొలువైన లక్ష్మీనర్సింహస్వామి



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో మల్లికార్జునస్వామి కల్యాణం చేస్తున్న అర్చకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు మురళీధర్‌శర్మ, రవిప్రసాద్‌శర్మ, ఉమాశంకరశర్మ ఆధ్వర్యంలో శివలింగానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారు స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని భక్తుల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని విద్యసరస్వతీదేవి, ఆంజనేయస్వామి, సాయిబాబా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ కాజిపేట రాజేందర్ దంపతులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయం డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో హోరెత్తింది. ఆదివారం వివిధ జిల్లాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివ్వప్ప, రాజేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ శివారులోని మంజీరా తీరంలో వెలసిన చాముండేశ్వరీ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పక్కనే ఉన్న మంజీరా నదిలో భక్తులు స్నానమాచరించి, భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తజన సందడి నెలకొంది.



చిలప్‌చెడ్(నర్సాపూర్): అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పవిత్ర కొనేరులో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపై కొలువైన స్వామి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ, విద్యాకర్‌చారి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



దీక్ష చేస్తున్న నాయకులు

రామాయంపేట(మెదక్): రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం దీక్షలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రజలు ఏడు నెలలకు పైగా దీక్షలు చేపట్టగా మంత్రి హామీతో విరమించారని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా ఎక్కడ డివిజన్ మంజూరు చేసినా ముందుగా రామాయంపేటకు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చి మరిచారని విమర్శించారు. ఇప్పటికైనా డివిజన్ మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్‌రెడ్డి, రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయకుమార్, మెదక్ అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, రామాయంపేట పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం



నిజాంపేటలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రమావత్ వినోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు సులేమాన్, కర్ణాకర్ రెడ్డి, జాల రవి, రమేశ్, పురుషోత్తం, ప్రకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, మహిపాల్‌నాయక్, స్వామినాయక్, పవన్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, భాషను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న లక్ష్మీనాథచార్యులు

చేగుంట(తూప్రాన్): మనదేశ సంస్కృతిని, సంస్కృత భాషను కాపాడుకోవాలని చిలకమర్రి లక్ష్మీనాథ చార్యులు అన్నారు. మండలంలోని పోతాన్‌పల్లి గ్రామంలో నర్సింహశర్మ ఆధ్వర్యంలో సంస్కృత భాషాభివృద్ధిలో భాగంగా సంస్కృత సేవసదనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై. మాట్లాడుతూ.. భారత్ విశ్వగురువుగా మారుతున్న తరుణంలో సంస్కృతిని కాపాడుకోవడం సంస్కృత భాషను నేర్చుకోవాలన్నారు. సంస్కృత సేవాసదనం ఆధ్వర్యంలో సంస్కృతం నేర్చుకోవడానికి ఆన్‌లైన్ తరగతులతో పాటు పుస్తకాలు సైతం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధిరెడ్డి, గోవింద్, విశ్రాంత ఉపన్యాసకులు యాదగిరి, రఘురాం శర్మ, రాజేశ్వరశర్మ, వేణుగోపాలశర్మతో పాటు సంస్కృత భాషాభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

లేగదూడకు డోలారోహణం



లేగదూడకు డోలారోహణం నిర్వహిస్తున్న దృశ్యం

మెదక్‌జోన్: తాము పెంచుకుంటున్న ఆవులకు ఇటీవలే ఆడ, లేగ దూడలు జన్మించడంతో దూడలకు శాస్త్రోక్తంగా ఆదివారం డోలారోహణం నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ పట్టణానికి చెందిన కొత్త ప్రభాకర్, చంద్రకళ పెంచుకొంటున్న ఆవులు ఇటీవలే రెండు దూడలకు జన్మనిచ్చాయి. దీంతో యజమానులు తమ బంధుమిత్రులు, సత్యసాయి భక్త బృందం సమక్షంలో వాటికి సాయిరాం, నందిని అనే పేర్లతో నామకరణం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం జెడ్పీపాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం సూరారం జెడ్పీ పాఠశాల ఆవరణలో 1992 – 93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఒకచోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు భిక్షపతి, అశోక్‌లను సన్మానించారు.



ఉపాధ్యాయులతో విద్యార్థులు

గోనెమైసమ్మ ఉత్సవాలు ప్రారంభం



భవిష్యవాణి వినిపిస్తున్న మహిళ

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో మహిషాసుర మర్దిని గోనె మైసమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో భాగంగా మొదటిరోజు గ్రామ దేవతలను, పంచాయతీ కార్యాలయం సమీపంలోని ఊరడమ్మ ఆలయం వద్ద వేకువజామున ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఉదయం గ్రామ పొత్తు, సాయంత్రం ఊరడమ్మ వద్ద రంగం, గావు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రమీల అనే మహిళ భవిష్యవాణి వినిపించారు. రంగం, గావు తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వైఎస్సార్‌టీపీ బలోపేతానికి చర్యలు



పార్టీలో చేరుతున్న ఆరేపల్లి గ్రామస్తులు

పెద్దశంకరంపేట(మెదక్): వైఎస్సార్‌టీపీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌షెట్టి అన్నారు. ఆదివారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నుంచి వైఎస్సార్‌టీపీలో చేరారు. కార్యక్రమంలో ఖేడ్ నాయకులు గోవింద్‌యాదవ్, శ్రీశైలం తదితరులున్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి



గజ్వేల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

గజ్వేల్: దౌల్తాబాద్ మండలం ఇందూప్రియాల్ గ్రామంలో ఈనెల 28న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రాములు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నీరుడి స్వామిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం గజ్వేల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. విగహావిష్కరణను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సూరంపల్లి కుమార్, సుంచు వెంకటేష్, పరుశురాములు, రామస్వామి, మహేశ్, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ముఖ ద్వార ఐదవ వార్షికోత్సవం



చండూర్ గేటు వద్ద ఉన్న ముఖద్వారానికి పూజలు చేస్తున్న గ్రామస్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ముఖ ద్వారానికి ఘనంగా ఏడవ వార్షికోత్సవాలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని చండూర్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామికి, అనంతరం చండూర్ గేటు వద్ద నిర్మించిన ఆలయ ముఖ ద్వారానికి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సాయిరెడ్డిగారి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వారి భజన మండలి సభ్యులతో భజన పాటలు, హారతి, ప్రసాదం పంపిణీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, నాగేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **పరామర్శ**

నర్సాపూర్: పట్టణ కేంద్రం నర్సాపూర్‌కు చెందిన వ్యాపారి జూలూరి గిరిని శివ్వంపేట జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా ఆదివారం పరామర్శించారు. కొంత కాలంగా జూలూరి గిరి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి, పరామర్శించి ఆరోగ్యం ఇతర విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సంతోష్, శ్రీనివాస్, /జ్ఞానేశ్వర్, ఓంకార్, నవీన్ తదితరులు అయన్ను సన్మానించారు.

◆ **ఆర్థికసాయం అందజేత**



శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. పేద కుటుంబానికి చెందిన కృష్ణారెడ్డి, కురుమ శివయ్య అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాడు. ఇదే గ్రామానికి చెందిన మాలోత్ తుకారం విద్యుత్‌షాక్ తగడంతో వారిని పరామర్శించారు. చికిత్స కోసం ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం గ్రామ యువకులకు క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పవన్‌గుప్తా, నవీన్ తదితరులు ఉన్నారు.

◆ **డబుల్ బెడ్రూం నిర్మించుకుంటే రూ.5లక్షలు**

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు అందిస్తామని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద శివునూర్ తండా, గోపాల్‌పూర్, కసాన్‌పల్లి గ్రామాల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వడ్ల నవీన్, శ్రీనివాస్, స్టాలిన్, అన్నం ఆంజనేయులు, పకీర్ నాయక్ మోహన్‌నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్ ప్లీనరీకి తరలిరావాలి**



పెద్దశంకరంపేట(మెదక్): ఈ నెల 25న బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్‌లో నిర్వహించే ప్లీనరీకి మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళిపంతులు, ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పేటలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ 25న అన్ని గ్రామాల్లో ఉదయం పార్టీ జెండాను ఆవిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు జంగం రాఘవులు, వెంకట్‌రెడ్డి, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలి



నర్సాపూర్: బసవేశ్వర చిత్రపటానికి పూజలు చేస్తున్న వీర శైవ లింగాయత్ ప్రతినిధులు



కొల్చారం(నర్సాపూర్): తుక్కాపూర్‌లో ..



టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో..

నర్సాపూర్: మహాత్మా బసవేశ్వర స్వామి జయంతిని పురస్కరించుకొని ఆదివారం పలువురు వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రతినిధులు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పూజల్లో సమాజ్ ప్రతినిధులు వీరప్ప గురూజీ, సంగమేశ్వర్, వినోద్, మల్లికార్జున్, నాగరాజు, శంకర్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకల్లో భాగంగా మెదక్ డీఎస్పీ సైదులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్బీసీఐ దిలీప్‌కుమార్, ఐటీకోర్ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, కోర్టు లైజనింగ్ ఎస్ఐ విఠల్, సిబ్బంది పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్లో భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో ఇంటింటికీ బసవేశ్వరుడి ఫొటోలను అందించారు. బొడ్మట్‌పల్లి గ్రామంలో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వప్న రవి, సర్పంచ్ సుప్రజ, ఎంపీటీసీ వాణి, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ముక్తార్, నాయకులు రమేశ్, బసంతరావు, కిషోర్, కిరణ్, అనిల్, వీరేశం, సాగర్, వీరన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

బొడ్మట్‌పల్లిలో..

మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో నిర్వహించిన బసవ జయంతిలో ఆ సంఘం అధ్యక్షుడు నర్సప్ప, పెద్దలు నర్సప్ప, వీరప్ప, ఈశ్వరప్ప, నాగప్ప, రాజుగౌడ్, రవీందర్, సంగమేశ్వర్‌రెడ్డి, వినోద్, శ్రవణ్,గంగారం, పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో ఆదివారం విశ్వగురువు, వీరశైవుల ఆరాధ్య గురువు బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చేవెళ్ల, చిల్వెర ఐబీ చౌరస్తా, బహిరన్‌దిబ్బ గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెలికాం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యులు కాశీనాథ్ బసవేశ్వరుని పూలమాల వేశారు.



అల్లాదుర్గం(మెదక్): చేవెళ్లలో..

కొల్చారం(నర్సాపూర్): సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో అక్కడి గ్రామ లింగాయత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. త్వరలోనే గ్రామంలో బసవేశ్వరుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు లింగాయత్ వర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం, దొడ్ల ఆంజనేయులు, శివశంకర్, శరన్, సతీష్, ఈశ్వరప్ప, సిద్ధప్ప పాల్గొన్నారు.